విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

లింగ వివక్షత నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలి

విశాలాంధ్ర-పాణ్యం: లింగ వివక్షత నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ డైరెక్టర్ వి.బి చిత్రా తెలిపారు. మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో లింగ భేదాలు సమతుల్య భవిష్యత్తు నిర్మాణం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఒకే ఒక్క వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో లింగ సంవత్సరం ఎంత ముఖ్యమో వివరించారు. లింగ వివక్షత తొలగింపునకు అవగాహన మనోభావాల మార్పు సమాన భాగస్వామ్యం అవసరమన్నారు. లింగ వివక్షను నిర్మూలించేందుకు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. విద్యార్థులు ఈ అంశంపై పరస్పరం విశ్లేషించు కున్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డీన్ డాక్టర్ అశోక్ కుమార్, కోఆర్డినేటర్ హరిత, జేఎన్టీయూఏ ముఖ్య వక్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటు తుపాకి స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - రుద్రవరం: నాటు తుపాకీతో అడవి జంతువులను వేటాడేందుకు అటవీ ప్రాంతంలో సంచరిస్తుండగా దాడి చేసి నాటు తుపాకిని స్వాధీనం చేసుకొని, ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఇంచార్జీ రేంజ్ అధికారి ముర్తుజావలి సోమవారం తెలిపారు. అక్రమంగా నాటు తుపాకీతో అహోబిలం నార్త్ బీటులోని నూతల బావి సమీపంలో అహోబిలం గ్రామానికి చెందిన వేటగాళ్లను గుర్తిం చేందుకు అటవీశాఖ ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సిబ్బందితో ఆదివారం దాడి చేయడం జరిగిందన్నారు. అహోబిలం గ్రామానికి చెందిన ప్రభాకర్, మరో ముగ్గురు కలిసి అడవీలోకి నాటు తుపాకీతో వెళ్లి అడవి జంతువులను వేటాడి చంపేందుకు తిరుగుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో ప్రభాకర్ అనే వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న నాటు తుపాకిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి సోమవారం ఆళ్లగడ్డ కోర్టులో హాజరు పరచగా కోర్టు అతనికి 15 రోజులు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురిని అతిత్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. వన్య ప్రాణులకు హాని తలపెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన తెలిపారు. ఈయన వెంట సెక్షన్ అధికారి రామకృష్ణ, బీటు అధికారులు నాగ హుస్సే నయ్య, నాగేంద్ర గౌడ్, ప్రొటెక్షన్ వాచర్లు సంజీవ, నాయక్‌లు ఉన్నారు.

పబ్లిక్ గ్రీవెన్స్‌కు పలువురు అధికారులు డుమ్మా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నది. మండల మండల కేం ద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు ఆయా గ్రామాల ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై సంబంధిత అధికా రులకు అర్జీలు ఇస్తుంటారు. మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కార్యక్రమాన్ని చేపడుతుంటే పలువురు శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ప్రజా సమస్య లను గాలికి వదిలేస్తున్నారు. సోమవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యక్రమానికి పలువురు మండల శాఖ అధికారులు గైరహాజరయ్యారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం నందు తహ సీల్దార్ శ్రీనివాసులు మాత్రమే పిజిఆర్ఎస్‌లో పాల్గొన్నారు. కొందరు అధికారులు పిజిఆర్ ఎస్‌కు అలా వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోయినట్లు సమా చారం. ఆయా శాఖ అధికా రులు ఇలాంటి కార్యక్రమాలకు హాజరు కాకపోతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రజల ఆరోపిస్తు న్నారు. వారంలో ఒక్కరోజు నిర్వహించే ప్రభుత్వ కార్యక్ర మాలకు హాజరు కాకుండాపై ప్రభుత్వ ఆశయాలు నీరుగారి పోతున్నాయి. ఇప్పటికైనా ఆయా మండల శాఖ అధికా రులు తప్పనిసరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాలు హాజరై ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మా గ్రామంలో మళ్ళీ రీ సర్వే చేపట్టండి

సుంకేసుల గ్రామస్తుల విన్నపం

విశాలాంధ్ర - మిడుతూరు: మా గ్రామంలో భూ సమ స్యలు అధికంగా ఉన్నా యని రీసర్వే మళ్ళీ చేపట్టా లని ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు సుంకేసుల గ్రామ స్తులు విన్నవించారు. సోమ వారం మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంవత్సరం పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి విధ్వంస పాలన చేపట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శి ంచారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్లే గ్రామంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నా యన్నారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకు అడుగడుగునా రెవిన్యూ సమస్యలపై వినతులు వెలువెత్తాయి. గ్రామంలో ప్రభుత్వ భూ ములు అధికంగా ఉన్నాయని, ఆ భూములలో సాగు చేపడుతున్నా మని, తమకు డీ పట్టా మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లారు. పట్టా భూము లు కలిగిన రైతుల భూములు ఆన్‌లైన్ లో మిగులు భూమి గా ఉందని ఆన్ లైన్ లో నమోదు చేయాలని విన్నవించారు. గత ప్రభు త్వంలో రీ సర్వే చేసే సమయంలో రైతులకు నోటీ సులు ఇవ్వకుండా సర్వే చేపట్టారని, మళ్లీ తిరిగి రీసర్వే చేపట్టేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి తమ భూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు గ్రామ స్తులు విన్నవించారు. ఎమ్మెల్యే రీ సర్వే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సర్పంచ్ ఇందిరమ్మ, తహసీల్దార్ శ్రీనివా సులు, ఇంచార్జ్ ఎంపీడీవో సురేష్ కుమార్, ఎంఈ ఓ-2 మల్లికార్జున నాయక్, ఏవో పీరునాయక్, డిప్యూటీ ఎంపీడీవో సంజన, పాల్గొన్నారు.

తహసీల్దార్ కావలెను

రెండు కార్యాలయాలకు ఒక్కరంటే ఒక్కరే..

శాశ్వత ప్రాతిపదికన తహశీల్దార్ కావాలంటూ ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: నంద్యాల రూరల్ మండలానికి తహసీల్దార్ కావాలెనని మండల ప్రజలు కోరుచున్నారు. నంద్యాల పట్టణంలో జనాభాను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వంతహసీల్దార్ రూరల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు పత్తి శ్రీనివాసులు ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. కాగా నంద్యాల మండలానికి, నంద్యాల పట్టణానికి రెగ్యులర్ తహసీల్దార్ కావలినని, పనులు ముందుకు సాగడంలేనది ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శాశ్వత ప్రాతిపదికన తహసీల్దార్‌ను నియమించాలని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు భావిస్తున్నారు. ప్రస్తుతము అర్బన్, రూరల్ కార్యాలయాలకు ఒక్కరే తహసీల్దార్ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. రెండు కార్యాలయాలకు రెగ్యులర్ ఎమ్మార్వోలు లేకపోవడం వల్ల పట్టణ ప్రజలతో పాటు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. గత ఏడు నెలల కిందట న్యాయశాఖ మంత్రి ఫరూక్ రూరల్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. గతంలో అర్బన్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రియదర్శిని రాజకీయ పరిణామం వల్ల కలెక్టర్ కార్యాలయానికి ఆమెను బదిలీ చేశారు. కానీ రాజకీయ ఒత్తిడి వల్ల అప్పటికప్పటికీ ఎస్ఆర్బీసీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పత్తి శ్రీనివాసులను తహసీల్దార్‌గా అధికారులు నియమించారు.

ఎవరొస్తారో తహసీల్దార్‌గా : నంద్యాల పట్టణ ప్రజలతోపాటు మండలంలోని ప్రజలు నంద్యాలకు ఎవరబ్బా తహసీల్దార్ అంటూ ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా విధులు నిర్వహి స్తున్న తహసీల్దార్ ప్రభుత్వ పనులు, సొంత పనుల మీద సెలవులు పెడితే, తమ పరిస్థితి ఎలా ఉంటుందని ఆందోళన పడుతున్నారు. నంద్యాల పట్టణ, మండల ప్రజలు అవసరాల నిమిత్తము, నంద్యాల జనాభాను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అర్బన్ తహసీల్దార్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలకు రెగ్యులర్ తహసీల్దార్ నియమించాలని ప్రజలు కోరుచున్నారు.

సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షురాలు శోభారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె జైలులోని ముద్దాయిలకు న్యాయ సేవలను గురించి తెలిపారు. సరైన భోజన వసతులు, వైద్య సదుపాయాలు అందు తున్నాయా, లేదా అని ఆరా తీశారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నచో కారా గారంలోని న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించ వచ్చన్నారు. పానెల్ లాయర్ వెంకటేశ్వర్లు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి అలంకార వస్తువులు

విశాలాంధ్ర -మహానంది : శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి అలంకార వస్తువులు అందజేశారు. మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకామేశ్వరి దేవి అమ్మవారికి నంద్యాలకు చెందిన వెంకటసుబ్బమ్మ, శ్రీలక్ష్మి, సూర్యకళ, రాజ్యలక్ష్మి మిత్రబృందం సోమవారం ఆలయ ఏఈఓ మధు రెండవ శుక్రవారం అలంకరించేందుకు గాజులను భక్తితో అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజు, పూర్ణా నంద, కొమొద్దీ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లాలోని అధికారులు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా బాధితుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమ స్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థ మయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి మంత్రుల రాక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని కొండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి కుంబాభిషేక మహా సంప్రోక్షణ పూజా కార్య క్రమాలకు ఈనెల 30న ఇరువురు మంత్రులు విచ్చేస్తున్నట్లు టిడిపి మండల కోఆర్డినేటర్ ఎంవీ శివరామిరెడ్డి సోమవారం తెలి పారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, దేవ దాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలు స్వామివారి మహా ప్రతిష్ట ఉత్సవానికి హాజరవుతారన్నారు. శ్రీకృష్ణదేవరాయలు పాలన కాలంలో నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం జీర్ణవస్థకు చేరడంతో ఐదు సంవత్సరాలుగా రాంకో సిమెంట్ యాజమాన్యం సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆలయ జీర్ణోదారణ పను లను చేపట్టి పూర్తి చేసింది. ఆలయ పున ప్రతిష్ట, కుంభాభిషేక పూజ తదితర నాలుగు రోజుల ఉత్సవ కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారని ముగింపు రోజున ఇరువురు మంత్రులు పాల్గొంటారని తెలిపారు.

చంద్రబాబు చేసిన మోసాలను గమనించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. దొర్నిపాడు మండలం లోని క్రిష్టిపాడు, చాకరాజువేముల గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే గంగుల పాల్గొన్నారు. క్రిష్టిపాడు, చాకరాజువేముల గ్రామ పంచాయతీలలో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల సమయంలో చంద్రబాబు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసంచేసిన విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు, ఎమ్మెల్యేలు ఆరితెరారని వాపోయారు.

బాలాజీ నాయక్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మండల నూతన విద్యాశాఖ అధికారిని మేరీ మార్గరెట్‌కి స్వాగతం పలుకుతూ బదిలీ అయిన మండల మాజీ విద్యాశాఖ అధికారిబాలాజీ నాయక్‌కి మండల ఉపాధ్యాయుల తరఫున ఘనంగా సన్మానించారు. గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మండల విద్యాశాఖ భవనంను సర్వ సుందరంగా తీర్చిదిద్దారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. నూతన విద్యాశాఖ అధికారిని మేరీ మార్గెట్‌కి స్వాగతం పలుకుతూ ఇద్దరికి ఘనంగా సన్మానించారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

కష్టపడి పనిచేయండి

పదవులు వాటికవే వస్తాయి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్రంలో గ్రామ గ్రామాన బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, కష్టపడి పని చేస్తే పార్టీలో గుర్తింపు పదవులు వాటి అంతట అవే వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. రాయలసీమ పర్యటనల్లో భాగంగా సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారధిలు నంద్యాల పట్టణానికి వచ్చారు. కూటమి ప్రభుత్వంలో బీజేపీ కేవలం భాగస్వామి మాత్రమేనని, ప్రభుత్వాన్ని అన్ని విధాలా నడుపుతోంది టీడీపీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో సభ్యత్వాల నమోదుతో పాటు, అన్ని విధాల నంద్యాల జిల్లాలో బీజేపీ బలంగా కనిపిస్తుండటం తనకు ఆనందంగా ఉందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మన సత్తా చాటాలన్నారు. అభిరుచి మధు సారథ్యంలో బీజేపీ ఇక్కడ మరింత బలపడుతుందన్న నమ్మకం తనకు ఉందని, పార్టీ మరింత పుంజుకునేందుకు ప్రజలతో మమేకం కావాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు సూచించారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ రాష్ట్రంలోనే నంద్యాల జిల్లా బీజేపీనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర నాయకత్వం సపోర్ట్ తో పాటు, స్థానికంగా ప్రతి కార్యకర్త తనకు అండగా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏమిటో ఇక్కడ చూపిస్తామన్నారు.

నంద్యాలలో బీజేపీ జోష్ : స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా బీజేపీ చేపట్టిన కార్యాచరణ నంద్యాలలో సంచనలం సృష్టించింది. పార్టీ కేడర్ లో జోష్ నింపేందుకు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ జిల్లా పర్యటనకు సోమవారం వచ్చారు. నంద్యాల పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఉదయం బిజెపి శాఖ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలకు సత్కార్యం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన మారుతీ వ్యాయామ మండలిని సందర్శించారు. పర్యటనలలో ఆయన రాక కోసం కార్యకర్తలు ఉత్సాహంగా స్వాగతం పలికారు. ర్యాలీ ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ర్యాలీలో భాజా భజంత్రీలతో పాటు ఒంటెలు, గుర్రాలు, హరిదాసులు, జానపద కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణమంతా కాషాయమయం అయిపోయింది. జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. రెండు గంటల పాటు ర్యాలీ నిర్వహించారు. పద్మావతినగర్ ఆర్చి దగ్గర జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించారు. పద్మావతి నగర్ నుంచి సౌజన్య ఫంక్షన్ హాల్ వరకు వేలాదిమంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైల పుణ్య క్షేత్రంకు రండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: భూకైలాసంగా విరా జిల్లుతూ అష్టాదశశక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ, మల్లి కార్జున స్వామి వార్ల దర్శనం కోసం శ్రీశైలం రావాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించినట్లు ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తన భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డితో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిశామని, పవిత్రమైన, ఎంతో విశిష్టమైన శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించమని హృదయ పూర్వకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనీ ఆహ్వానించడం జరిగిందని, ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించడం గౌరవంగా భావిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

ఘనంగా నాగుల చవితి

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలో సోమవారం నాగుల చవితి, గరుడ పంచమి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కొలువై ఉన్న నాగేంద్రుని పుట్టలో పాలుపోసి, పిండి వంటలు, పప్పు దినుసులు నైవేద్యంగా పెట్టి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి మొక్కులను తీర్చుకున్నారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగావస్తున్న ఆచారం అని ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోయి సుఖశాంతులతో వర్ధిల్లాలని పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా మహిళలు పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి పండుగ వేడుకలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పవిత్ర శ్రావణమాసంలో రోజుకో విశిష్టత ఉంది. అందులో భాగంగానే సోమవారం నాగులచవితి సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే మహిళలు నగులకట్టల వద్ద, ఆయా ఆలయాల్లోని నాగుల విగ్రహాలకు, నాగుల పుట్టల వద్ద పాలు పోసేందుకు బారులు తీరారు. శ్రావణమాసంలో వచ్చే నాగుల చవితి, పంచమిలను రాయలసీమలో మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. నాగులచవితి రోజు ఉపవాసం ఉండి నాగులకు ఇష్టమైన పెలాలు, పాలు, నైవేద్యం, పండ్లు వంటివి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. మరుసటి రోజు పంచమి రోజు నాగులకు పాలు పోసి తమను చల్లగా చూడమని నాగులను భక్తులు కోరుకుంటారు. నాగుల పంచమి రోజు కొత్తగా పెళ్లి అయిన దంపతులతో నాగులకు పాలు పోసి పూజిస్తారు. దీంతో నాగదేవత ఆశిస్సులు వారికి కలుతాయని నమ్మకం. కోవెలకుంట్ల పరిధిలోని వెలగటూరు, బిజినవేముల, లింగాల, వల్లంపాడు, గుంజలపాడు తదితర గ్రామాలలోనాగదేవత విగ్రహాలకు, నాగుల పుట్టలకు భక్తులు పాలు పోసి నాగుల పంచమిని జరుపుకున్నారు. సంతానంలేని వారు భక్తిశ్రద్ధలతో నాగులను పూజించడంతో నాగదేవత అనుగ్రహం లభించి సంతానం కలుగుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.పలు దేవాలయాల్లో మహిళల సందడి నెలకొంది. శివాలయాల్లో నాగులకు అభిషేకం చేసేందుకు జంటలు పొటెత్తారు. మొత్తానికి భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అత్యవసర సమయాల్లో 108 వాహనాన్ని ఉపయోగించుకోండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అన్ని వర్గాల ప్రజలకు ఆపద్బాంధవుడుగా ఉన్న 108 వాహనాన్ని అత్యవసర ప్రమాద పరిస్థితిలో ఉపయోగించు కోవాలని ఉమ్మడి జిల్లా 108 సర్వీస్ మేనేజర్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న108 వాహనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,గర్భవతులు, తేలుకాటు, విద్యుత్ షాక్, పాము కాటు తదితర అత్యవసర పరిస్థితులలో 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. చిన్న కారణాల చేత సర్వీసును ఉపయోగించుకోవడం వల్ల పెద్ద ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల వారికి ఈ సర్వీస్ అందకుంటే వారు ప్రాణాపాయ పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టెక్నీషియన్ చంద్ర నాయక్,పైలెట్ చిన్నయ్య, పవన్ గోపాల్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని అన్ని గ్రామాల్లోని మహిళలు నాగుల చవితి పర్వ దినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వ హించారు. మండలంలోని అన్ని గ్రామా ల్లోని మహిళలు పుట్టల వద్దకు, నాగుల కట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మహిళలు సెంటర్లో ఉన్న నాగుల కట్ట వద్ద, శివాలయం వద్ద ఉన్న పుట్ట దగ్గరికి, వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద ఉన్న నాగుల కట్ట వద్దకు చేరుకొని, నూగులు, బియ్యం పిండితో చేసిన ప్రత్యేక వంటలతో నాగ ప్రతిమకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాలు పోసి మ్రొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు ఒకరికి ఒకరు వాయినాలు సమర్పించు కున్నారు. ఈ పర్వదినాన్ని నిర్వహించడం తెలుగు సంప్రదాయ ప్రకారం ఆనవాయితీగా వస్తోంది.

ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి దంపతులు, యాగంటిపల్లె ఉప ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

వడ్డెర్ల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అన్ని రంగాలలో వెనుకబడిన వడ్డెర్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని అఖిలభారత వడ్డెర్ల జాతీయ సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు అన్నారు. సోమవారం మండలంలోని అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల యందు వడ్డెర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిన వడ్డెర్ల బ్రతుకులు మారలేదన్నారు. ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సాహం లేక అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నా రన్నారు. నాపరాతి గనులలో పనులు చేస్తూ వడ్డెర్లు జీవనం సాగిస్తు న్నారన్నారు. 20 సంవత్సరాల కిందట వడ్డెర సొసైటీ ఏర్పాటు చేసుకున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదన్నారు. ఒక్కొక్క సొసైటీకి మైనింగ్ లీజుల కోసం 12 ఎకరాలు కేటాయించిన ఉపయోగపడలేదన్నారు. వడ్డెర ఫెడరేషన్ కింద ఒక్కొక్క సొసైటీకి రు 30 లక్షలు ఇచ్చి 50శాతం సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండా సుధాకర్, వెంకటకృష్ణ, దేరంగుల నాగేశ్వర్, నాగాంజనేయులు, గోపాల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: సిద్ధాపురం ఎత్తిపోతల పథకంతో రైతుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. సోమవారం తెలుగుగంగ జలాశయం నుంచి లిఫ్ట్ ద్వారా సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేజ్ - 2 పంపు హౌస్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, రెండు పంపుల ద్వారా 200 క్యూసెక్కుల నీరు విడుదల చేశా మన్నారు. డెలివరీ పాయింట్ వద్ద గంగమ్మకు సారే సమర్పించి, జల హారతి ఇచ్చారు. దేవుడి ఆశీస్సులతో ఈ ఏడాది నెల రోజుల ముందుగానే శ్రీశైలంతో సహా రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండాయన్నారు. వైసిపి హయాంలో ప్రాజెక్టులను సర్వనాశయం చేశారు. నిర్వహణకు కనీసం గ్రీసు కూడా ఇవ్వలేదు ఈ అసమర్థులు ఏడాది ఎన్డీయే పాలనలోనే తెలుగుగంగ, సిద్ధాపురం చెరువుల నిర్వహణకు రూ.9 కోట్ల నిధులు మంజూరు, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం సాగునీటి కాలువలు, లైనింగ్, హైలెవల్ కేబుల్ తదితర వాటికి రూ.86 కోట్లతో అనుమతులు, వైసిపి హయాంలో సిద్ధాపురం ప్రాజెక్ట్ అడవిని తలపించేది, గండి పడితే కూడా స్పందించలేదు అనాటి అసమర్థ వైసీపీ పాలకులన్నారు. సిద్ధాపురం ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందిస్తాం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు మరో తూము ఏర్పాటు చేసి మరో 5వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

విద్యారంగాన్ని నీరుగారుస్తున్న కూటమి ప్రభుత్వం

ధర్మస్థల హత్యోదంత ఘటనల దర్యాప్తును వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్ణాటకలోనీ మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వారం రోజులుగా వెలుగు చూస్తున్న వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం, హత్యోదంతం ఘటనలపై దర్యాప్తును వేగవంతం చేసి,దోషులను కఠినంగా శిక్షించాలని ఏపి మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) డిమాండ్ చేసింది.ఈ హత్యోదంత ఘటనలపై సమగ్ర దర్యాప్తు ను జరిపి దోషులను కటినంగా శిక్షించాలని కోరుతూ ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుక, నగర కార్యదర్శి వి.భారతిలు పాల్గొని మాట్లాడారు. హత్యోదంత పరంపర ఘటనలు మనసును కలిచి వేస్తుందని, ఆశ్రమాలు, ఆలయాలు, ఆధ్యాత్మిక చింతన, భక్తి పేరుతో మహిళలను వంచిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో పెద్ద మనుషులుగా మత గురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను హరించివేస్తున్నారని మండిపడ్డారు. తమకున్న అధికార బలం అండబలం, డబ్బు పలుకుబడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలేనని పేర్కొన్నారు. 1998 నుండి 2014 వరకు దాదాపు 500 మందికి పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. ధర్మస్థల ఉదంతం పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఉదంతాన్ని బయట పెట్టిన పారిశుద్ధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్ కు అతని కుటుంబానికి రక్షణ కల్పించాలి, నిందితులు సాక్ష్యాలను నాశనం చేయకుండా ఉండేలా మృత దేహాలను వెంటనే వెలికి తీసేందుకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పావని, విజయ, సుధా, కోటమ్మ, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, చంద్రకళ, ఆశాబేగం పాల్గొన్నారు.

- సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప పిలుపు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నేలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఃజిల్లా సమితి సమావేశం కర్నూలు నగరంలోని స్థానిక సీఆర్ భవనం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, ప్రస్తుత సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ బాషలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో తుట్లు పొడిచిందన్నారు. విద్యా ప్రవేటీకరణ కార్పోరేటీకరణను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువగళం పాదయాత్రలో విద్యార్థులకు అనేక హామీలిచ్చి, ఇప్పటివరకు ఒక్క దానిని నెరవేర్చలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, అరకొర వసతులతో సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ఇప్పటికైనా ఈ జిల్లాలో ఉన్న సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓ వైపు విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో కాషాయీకరణ చేయడానికి కుట్ర పడుతుందన్నారు. అందుకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు పోరాటాలు కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి, బీజేపీ అనుసరిస్తున్న పాసిస్టు విధానాన్ని వ్యతిరేకంగా, మతం మాదాన్ని తరిమి కొట్టడానికి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండదండగా సీపీఐ జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9, 10, 11వ తేదీల్లో కర్నూలు నగరంలో జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభల్లో వేలాది మంది విద్యార్థులు తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్, రంగస్వామి, థామస్, శరత్ కుమార్, వీరేష్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి, అభిరామ్, అశోక్, జిల్లా సమితి సభ్యులు, మునిస్వామి, శివ, వీరేష్, వీరాంజి, విష్ణు, హనుమంతు, హాజీ, అఖిల్, శ్రీకాంత్, ఆలీ, నాని, మోహన్, కుమార్, అక్బర్, నవీన్, ఊరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు..

విశాలాంధ్ర- హొళగుంద: మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో జరిగిన పిచ్చి మొక్కలు, పట్ట పగలే సంచరిస్తున్న విష పురుగులు అనే శీర్షిక 27న విశాలాంధ్ర పత్రికల్లో ప్రచురితమైంది. విశాలాంధ్ర పత్రికకు స్పందించిన తహసీల్దార్ నిజాముద్దీన్ సోమవారం గ్రామ సేవకుల శ్రమదానం ద్వార పిచ్చి మొక్కలను తొలగించారు. రంపచోట్లను నరికి కార్యాలయ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచారు. తహసీల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ తనతో పాటు గ్రామ సేవకులు శ్రమదానం ద్వార పిచ్చి మొక్కలను తొలగించారని అన్నారు. విషపురుగులు తిరగకుండా చర్యలు తీసుకుంటామని ఎవరు భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. శ్రమదానంలో తహసీల్దార్ నిజాముద్దీన్, వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు మల్లయ్య, రెవెన్యూ అసోసియేషన్ సంఘం నాయకుడు ముకప్ప, గ్రామ సేవకులు నరసమ్మ, లక్ష్మి, వీర నాగప్ప, జయప్ప, మహేష్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని విట్టల్ నగర్‌లో ఉన్న గుడ్ షెఫర్డ్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా వైసీపీ మహిళ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నప్పటి నుంచి క్రీడల సాధన చేయడం అలవాటు చేసుకోవాలని వ్యాయామం తప్పనిసరిగా జీవితంలో చర్య కావాలని తెలిపారు. అత్యుత్తమ క్రీడా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నేరుగా ఉద్యోగాలు కల్పించే వెసలు బాటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, గుడ్ షెఫర్డ్ విద్యాసంస్థల అధినేత మిన్నెల, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు రాఘవేంద్ర, సుభాన్ బాష, కిరణ్ కుమార్ మధుసూదన్, రమ్య, కాశీనాథ్, స్వాతి, ప్రకాష్, రాజేశ్వరి, సునంద, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు రస్తా చూపండి..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో తమ పొలాలకు రస్తాను చూపించాలని సోమవారం ప్రజా గ్రీవెన్స్‌లో రైతులు తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలోని కట్లగేరి నుంచి ఉప్పర తాయన్న పొలం వరకు రస్తా సరిగా లేదన్నారు. తమ పొలాలకు వెల్లాలన్నా, ఎరువులు తీసుకో పోవాలన్నా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలమైనందున రైతులు పొలాలకు వెళ్లాలంటే రహదారి చిత్తడిగా మారుతుందన్నారు. అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, పొలాలకు వెళ్లేందుకు రస్తాకు ఎర్రమట్టి వేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తాయన్న, యంకన్న, నర్సింహులు, గోవిందు, వీరేష్, దస్తగిరి, రాముడు, ఈరన్న, తిమ్మప్ప, అమరేష్, అయ్యప్ప, భీమన్న, రామ్మూర్తి, ఉసేన్ సాబ్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కోసమే పీ4 విధానం అమలు

విశాలాంధ్ర - కర్నూలు: పేదరిక నిర్మూలన కోసమే రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానం అమలు చేస్తోందని, పేదలను ఆదుకునేందుకు పీ4 విధానంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో పీ4 విధానం అమలుపై విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, కళాశాలల యాజ మాన్యాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులతో భాగ స్వామ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అవసరంలో ఉన్న వారికి సాయం చేయడం పుణ్య కార్యం అని, ఈ అవకాశం పి 4 విధానం ద్వారా లభిస్తోందన్నారు. సాయం చేయగలిగిన సామర్థ్యం ఉన్నవారు మానవతా కోణంలో ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పేదరికం నిర్మూలించడమే పీ4 పాలసీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసే వారిని మార్గదర్శులుగా పేర్కొనడం జరుగుతోందని, ఇప్పటి వరకు 22 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులుగా ముందుకు వచ్చారన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ దూదేకుల ఇబ్రహీం మృతి

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: డోన్ పల్లె వెలుగు బస్సు ప్రమా దవ శాత్తు ఐచర్ వాహనాన్ని ఢీకొన్న సంఘ టన అమకతాడు టోల్ ప్లాజా దగ్గర చోటు చేసుకుంది. పోలీసులు వివరాల మేరకు డోన్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు కర్నూల్ నుండి డోన్ కు వెళ్తూ అమకతాడు టోల్ ప్లాజా దగ్గర ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న గుర్తు తెలియని ఐచర్ వాహనాన్ని ఈనెల 26 తేదీ శని వారం ఢీ కొట్టిందన్నారు. బస్సు ముందు భాగంలో ఉన్న అద్దాలు ధ్వంసమై డ్రైవర్ దూదేకుల ఇబ్రహీంకు రక్త గాయాలు అయ్యాయి మరి కొంతమంది ప్యాసింజర్లకు చిన్నపాటి దెబ్బలు తగిలాయన్నారు. గాయాలైన వారిని డోన్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండ డంతో మెరుగైన చికిత్స కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు డ్రైవర్ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతిందింది నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, నాగలూటి గ్రామం మృతునికి కుమారుడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అటెండర్ మృతి.. పలువురి సంతాపం

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల రెవెన్యూ కార్యాలయంలో అటెండర్ గాపని చేస్తున్న షాలుమియ్య (48) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే కార్యాలయంలో పని చేస్తూ మధ్య, మధ్యలో బదిలీలు అవుతూ తిరిగి ఇక్కడే 15 ఏళ్ల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. మండలంలోని అందరికీ సుప రిచితుడే. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ సోమ వారం కోలుకోలేక కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె సంతానం. అటెండర్ షాలుమియా మృతి చెందిన విషయం తెలుసుకున్న తహసీల్దార్ వెంకట లక్ష్మి, రెవెన్యూ అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

మరమ్మతులతో విద్యుత్తుకు అంతరాయం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని లక్క సాగరం ఫీడర్ నందు మరమ్మతుల పనుల వలన విద్యుత్‌కు అంతరాయం ఉన్నట్లు కరెంటు ఏఈ మద్దిలేటి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన విద్యుత్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లక్క సాగరం సబ్ స్టేషన్ ఫీడర్ నందు కరెంటు మరమ్మతుల పనులు జరుగుతున్నాయి కనుక లక్కసాగరం, చిట్యాల ఫీడర్ క్రింద ఉన్న గ్రామాలకు త్రీఫేస్ కరెంటు మార్పు చేయడం జరిగిందన్నారు. ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు కరెంటు వదులుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల పనులు జరుగుతాయని, త్రీఫేస్ కరెంటు ఉండదన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జిల్లా వ్యవసాయ కార్యాలయంలో 2016 - 2019 మధ్యకాలంలో రూ93 లక్షల నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం కలెక్టర్‌ను కోరారు. సోమవారం అయన ప్రకటన విడుదల చేశారు. 2016 మరియు 2019 సంవత్సరం కాలంలో జేడీఏలుగా పనిచేసిన ఠాగూర్ నాయక్,ఉమామహేశ్వరమ్మతో పాటు అదే కార్యాలయంలో పనిచేసే రాజేష్ మరి కొంతమంది జాతీయ ఆహార భద్రతా మిషన్ నిధులు రూ 93 లక్షలు కాజేశారన్నారు. బోగస్ సంస్థలు సృష్టించి దొంగ అకౌంట్లకు ప్రభుత్వ నిధులు దారి మళ్లించారన్నారు. ఈ నిధులను ఇతర వ్యక్తుల ఖాతాలోకి జమ చేయడంలో జేడీఏల పాత్ర ప్రత్యక్షంగా ఉందని, ఉన్నతాధికారులు వారిని దోషులుగా నిర్ధారించారని తెలిపారు. నామమాత్రంగా విచారణ చేసి వీరిని వదిలేశారని తెలిపారు. నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నత అధికారులు స్పందించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించి చర్యలు తీసుకొని రూ.93 లక్షలు ప్రభుత్వ ఖజానాకు రికవరీ చేయాలని కె.జగన్నాథం కోరారు.

మండల విద్యాధికారిగా డి.గోవిందు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - నందవరం : నందవరం మండల నూతన విద్యాధికారి-1గా డి.గోవిందు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఇన్చార్జి ఎంఇఓ రామాంజనేయులు నుండి బాధ్యతలు స్వీకరించి, మాట్లాడుతూ ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యాభివృద్ధికి విచ్చేస్తానని, రాబోయే రోజుల్లో ప్రతి పాఠశాలలో ఉత్తీర్ణత పెంచేందుకు ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో డ్రాప్ అవుట్లను తగ్గించి పిల్లలను పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎంఇఓను ఎమ్మిగనూరు బాలుర జెడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజా రామ్మోహన్, ప్రకాష్, నాగభూషణం, నాయుడు, ఖాన్ లు, నందవరం స్పెషల్ పాఠశాల హెచ్ఎం ఎండి శ్రీనివాసులు, మహబూబ్ బాషా, ఖాజా లు శాలువా కప్పి, పూలదండలతో సన్మానం చేశారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున ప్రారంభించాలి

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నవ్యకి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన్న, నాయకులు కృష్ణ రేణుక రామాంజనేయులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న 46 క్లెయిమ్స్ ను విడుదల చేయాలన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 17ను తీసుకుని వచ్చి సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను రూ.460 కోట్లు నవరత్నాలకు వాడుకుని కార్మికులకు ద్రోహం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చంద్రబాబునాయుడు అధికారంలోకి కార్మికులను ఆదుకుంటాం, సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను వెంటనే సంక్షేమ బోర్డులోకి నిధులను జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వెంటనే అమలు చేయాలన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నాగదేవత కట్టలు

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుందలో సోమవారం నాగదేవత కట్టలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు నాగుల చవితి సందర్భంగా నాగదేవతకు పూర్వీకులు, కుటుంబ సభ్యుల పేరిట పాలు వేశారు. పూజారులతో నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. బస్టాండ్ లోని నాగప్ప కట్ట, తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న నాగదేవతకు ప్రజలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగను ఘనంగా జరిపారు.

రాష్ట్ర శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బీటి నాయుడు నియామకం

విశాలాంధ్ర - ఆదోని : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో కీలకమైన పరిణామంగా, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బీటి నాయుడును నియ మిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర లెజీస్లేచర్ జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ సూర్యదేవర శనివారం నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. శాసనసభ సభ్యుల అధికారాలు, హక్కులకు సంబంధించిన అంశాలను పరిశీలించి, తగిన సిఫార్సులు చేయడంలో ప్రివిలేజ్ కమిటీ కీలకపాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో బీ.టి.నాయుడు అనుభవం, శాసనపరమైన పరిజ్ఞానం కమిటీ పని తీరును మరింత బలోపేతం చేయనున్నది. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు అత్యంత సన్నితుడిగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పాటు పడుతున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు పదవులు ఇవ్వడంపై జిల్లా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బిటి అభిమానులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలను పదేపదే తిప్పుకోవద్దు

శాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర నలుమూలల నుండి నగరపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని, ఏవైనా చిన్నపాటి పత్రాలు, పనుల కోసం చరవాణి వినియోగించాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. చట్ట పరిధికి లోబడి సమస్యను పరిష్కరించాలని, అందుకు విరుద్ధంగా ఏవైనా ఉంటే అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 23 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిపిఆర్ఓలు వెంకటలక్ష్మి, శ్రీనివాసులు, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

చెట్లకు తాకిన విద్యుత్ తీగలు.. ఆందోళనలో ప్రజలు

విశాలాంధ్ర- హొళగుంద: వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణంలో తీగలు చెట్లకు తాకాయి. దీనితో ప్రజలు ఆందోళన చెందారు. వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి ఎల్ఎల్సీ క్వార్టర్స్, శ్రీరామ్ నగర్ కాలనీ, బోరు బావులకు, గృహాలకు విద్యుత్ అధికారులు రోజు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. విద్యుత్ తీగల కింద వర్షానికి చెట్లు పెరిగి, తీగలకు తగులుతున్నాయి. గాలులకు విద్యుత్ తీగలు చెట్లకు తాకడం వల్ల నిప్పురవ్వలు ఎగసిపడుతున్నాయని, విద్యుత్ అంత రాయం ఏర్పడుతుందని ప్రజలు వాపోయారు. విద్యుత్ తీగలు చెట్లకు తాకడం వల్ల చెట్లకు విద్యుత్ సరఫరా జరిగితే పెద్ద ప్రమాదం జరుగు తుందని ప్రజలు భయందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికారి కార్యాలానికి రైతులు అధిక సంఖ్యలో వస్తారని, చెట్లను తాకితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ తీగెల కింద చెట్లు, చెట్ల పోదులు విపరీతంగా పెరిగాయని, ప్రమాదం జరగకముందే విద్యుత్ తీగలకు తాకిన చెట్లను తొలగించాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కౌలు రైతులను ఆదుకోవాలి : కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం సచివాలయాల ముందు కౌల్ రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని చిన్న హరివాణం, మదిరి, మండిగిరి, 104 బసాపురం, పట్టణంలోని శంకర్ నగర్ సచివాలయాల ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి మదిరి ఎల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తూరు గంగన్నలు పాల్గొన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేశ్ ఆధ్వర్యంలో శంకర్ నగర్ సచివాలయం ముందు ఆందో ళన నిర్వహించారు. ఏపీ రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బసాపురం గోపాల్ ఆధ్వర్యంలో 104 బసా పురం సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార క్రమాన్ని ఉద్దేశించి కౌలు రైతు సంఘము జిల్లా కార్యదర్శి తిమ్మయ్య మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంట సాగు కోసం కౌలు కార్డుకు రుణాలు మంజూరు చేసి ఆదు కోవాలన్నారు. ఎరు వులు విత్త నాలు రాయితీతో అందించాలని కోరారు. అనంతరం స్పందనలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు.

కర్నూలు రూరల్ మండలంలో..

కోడుమూరులో..

ఆదోనిలో..

పెద్ద కడబూరులో..

ఆలూరులో..

వెల్దుర్తిలో..

పత్తికొండలో..

నందవరంలో..

ఆస్పరిలో..

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

ఐకమత్యంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యం : నియోజవర్గ కన్వీనర్ మద్దయ్య

విశాలాంధ్ర - బనగానపల్లె: ఐకమత్యంతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ జి.మద్దయ్య యాదవ్, మండల అధ్యక్షులు ఎన్.గణ మద్దిలేటి యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు చల్లా బాలస్వామి యాదవ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని పలుకూరు గ్రామంలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. విద్య లేక యాదవ్‌లు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో యాదవులకు తగిన ప్రాధాన్యత లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. యాదవులు ఐకమత్యంతో తమకు రావాల్సిన హక్కుల కోసం, రాయితీల కోసం పోరాటం చేయాలన్నారు. యాదవ సంఘాన్ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి రాళ్ల కొత్తూరు శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులు నందవరం బాల వెంకటేశ్వర్లు యాదవ్, ఎల్ఐసి శ్రీరాముల యాదవ్, నాయకులు చౌడం శ్రీనివాసులు యాదవ్, రామ పుల్లయ్య యాదవ్, ఎల్లాల వెంకటేశ్వర్లు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిర్మానుష్య ప్రదేశాల్లో డ్రోన్‌లతో నిఘా



విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నిర్మానుష్య ప్రదేశాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను గుర్తించేందుకు డ్రోన్ల నిఘా ద్వారా పర్యవేక్షించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాలలో నిఘా నిర్వహించామన్నారు. బుగ్గ రస్తా సమీపంలోని బహిరంగ ప్రాంతం, లాల్ స్వామి దర్గా శివార్లు, కలుగోట్ల పల్లెకు వెళ్లే రహదారి మరియు చింతల చెరువు సమీపంలోని భైరవ గుండాల స్వామి పరిసరాలు, తెలుగు గంగ కాలువ కట్ట వెంబడి పర్యవేక్షించామన్నారు. బహిరంగంగా మద్యం సేవించడం తదితర అనుమానాస్పద కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులను గుర్తించడంపై ఈ ఆపరేషన్ దృష్టి సారించిందన్నారు. ఈ ఆపరేషన్ సమయంలో ఇంటెన్సివ్ నిఘా కోసం డ్రోన్‌ను వినియోగించామన్నారు. ఈడ్రోన్ పర్యవేక్షణలో బహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు నమోదు చేసామన్నారు.

టీడీపీతో పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - బండి ఆత్మకూరు: మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సోమవారం న్యాయ శాఖ మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ప్రభుత్వ పనితీరును టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది. జగన్ పాలన నచ్చకే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేం దుకు కూటుమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి బిడ్డకు తల్లికి వందనం అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, దూదేకుల సిద్దయ్య, రామ లింగారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బైరెడ్డి లక్ష్మిరెడ్డి, లింగారెడ్డి. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర- గూడూరు: మెప్మాలో పనిచేస్తున్న ఆర్పిలకు ఐదు నెలల బకాయిలు చెల్లించాలని సిఐటియు డివిజన్ నాయకులు మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు నగర పంచాయతీ కార్యాలయంలో స్థానిక మెప్మా అర్పి సంఘం ఆధ్వర్యంలో మహిళలు నిరసన వ్యక్తం చేసి పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని టిఎంసి రాములకు వినతిపత్రం అందించారు. సిఐటియు మోహన్ మాట్లాడుతూ ఆర్పీలకు ఐదు నెలల జీతాలు పెండింగ్లో ఉండటం వలన కుటుంబ జీవనోపాధి కష్టంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ కేటాయించి ప్రతి నెల జీతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యశోద, భారతి, ఆర్పీలు నాగమణి, సుజాత, రుక్మిణి, కన్యాక లక్ష్మి, సురేఖ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: బాలికల ప్రభుత్వ కళాశాలకు అనువుగా వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కళాశాల విద్యార్థులు, డిఎస్ఎఫ్ నాయకులు బాలికల కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ప్రస్తుత వసతి గృహం నుంచి రోజుకి రెండు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో పలు సందర్భాల్లో సంబంధిత సమస్యపై అధికారులకు విన్నవించిన పట్టీ పట్టినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా మహిళా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి కళాశాలకు దగ్గరలోనే వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫైర్ ద్వారా పరిస్థితి గృహాలను పి4 ద్వారా అభివృద్ధి చేస్తామని ప్రకటించడం సరికాదని డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అభ్యంతర వ్యక్తం చేసింది. పీ4 విధానంతో వసతి గృహాలను ప్రైవేటుపరం చేయడం లేదా మూసి వేయడానికి ఆస్కారం ఉంటుందని అటువంటి ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. పి4 ద్వారా అభివృద్ధి పేరుతో ప్రైవేట్ వరం చేస్తే విద్యార్థులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.

అత్యంత భక్తి శ్రద్ధలతో నాగల చవితి పండుగ

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణం, మండలంలోని గ్రామాల్లో నాగుల చవితి పండుగను భక్తులు ముఖ్యంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జాము నుండే మహిళలు నాగులు కట్ట వద్ద, ఆలయాల్లోని నాగుల విగ్రహాల వద్ద, పాలు , పండ్లు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా విప్లవ ఉద్యమనేత చారు మజుందార్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నక్సల్బరీ విప్లవ ఉద్యమ నేత చారు మజుందార్ 53 వ వర్ధంతి అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించి పట్టణంలోని వాల్మీకి నగర్ బైపాస్ రోడ్డులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ (ఎమ్మెల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ వేగుచుక్క నక్సల్బరీ ఉద్యమ నేత చారు మజుందారు ఆశయాలు కొనసాగిస్తామని కార్యకర్తలందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో విప్లవకారుల పైన ప్రజాస్వామ్యం పైన జరుగుతున్న మతోన్మాద ఫాసిస్టు దాడులను ఎదిరించాలని దేశంలో ఆపరేషన్ కగారు పేరుతో ఛత్తీష్ఘడ్ అడవుల్లో మావోయిస్టులపై నరమేధం కొనసాగిస్తున్నారన్నారు. దీంతో ఆదివాసీలను అంతం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాటే పోగు స్వమన్న, చెరుకు చర్ల గాబ్రియల్, ఈ భాస్కర్ గౌడ్, ఎస్ మహబూబ్ బాష, ఈ నరసింహ, తుడుచర్ల రాజు, చిన్న అంకన్న, వడ్డే రాజు, వి.సుధాకర్, మహిళా నాయకురాలు. ఎస్ బీబీ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

విశాలాంధ్ర - సి.బెళగల్. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఏఎస్‌డబ్ల్యూఓ లీలావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె హాస్టల్ విద్యార్థులకు అందించే ఆహారాన్ని, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు బాల్యదశ నుండి క్రమశిక్షణతో కూడిన విద్యలభ్యసించి విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హాస్టల్లోని గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మెలకువలు పాటించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థుల పెట్టెలు, రగ్గులు, ప్లేట్లు, క్లాసులు వంటివి విద్యార్థులకు కొరత లేకుండా చూడాలని సంబంధిత హాస్టల్ వార్డెన్ భాస్కర్ను ఆమె ఆదేశించారు.

పరిశుభ్రత, నాణ్యత పాటించని హోటళ్లపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లా వ్యాప్తంగా సరైన నాణ్యత అందించకుండా, పరిశుభ్రత పాటించకుండా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న హెూటళ్లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా కలెక్టర్ రంజిత్ బాషకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష కు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హెూటల్ నిర్వాహకులు సరైన శుభ్రత ,నాణ్యత పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా చాలా మంది ప్రజలు గ్యాస్టిక్ ,అల్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని హెూటళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, నాయకులు గోవర్ధన్ పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: వైసీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం పట్టణంలో జోరుగా సాగుతోంది. పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 6వ వార్డు కౌన్సిలర్, జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో 5, 6వ వార్డులలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక హాజరయ్యారు. శివన్న నగర్, ఎన్టీఆర్ కాలనీల్లో మహిళలతో సమావేశమై, ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ పథకాలు అమలయ్యాయా అనే దానిపై నేరుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి, నియోజవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంత, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు సోమేష్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసంక్రమిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎరుకలచెరువు గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులు అనగా బీపీ, షుగర్, క్యాన్సర్, మానసిక ఆరోగ్య పీడితలను తదితర వాటిపై ప్రజలకు తెలియజెప్పి సరైన సమయంలో చికిత్సను తీసుకునే విధంగా చూడాలన్నారు. వ్యాధి మరింత ఉధృతం కాకుండా చికిత్స వలన నివారించవచ్చు అన్నారు. ముఖ్యంగా మహిళల్లో రొమ్ము,గర్భాశయ మరియు ఇతర క్యాన్సర్ వ్యాధులను వెంటనే తొలి దశలోనే గుర్తిస్తే నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గజేంద్రారెడ్డి, సామాజిక ఆరోగ్య కార్యకర్త అనూష, లక్ష్మి ఆశ కార్యకర్తలు సౌమ్య, మునెమ్మ, ఎలీషమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీజేపీ కృషి చేస్తోంది

విశాలాంధ్ర - బనగానపల్లె: రాష్ట్ర అభివృద్ధి బీజేపీ కృషి చేస్తుందని బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ జిల్లా కేంద్రం నంద్యాలకు వస్తున్న దృశ్య అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది. నంద్యాలకు వెళ్లిన వారిలో నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు శరత్ చంద్ర, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్, రూలర్ అధ్యక్షుడు హరి, పట్టణ అధ్యక్షుడు యాదగిరి, చాందిని తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం

విశాలాంధ్ర-కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ హాల్‌లో జూలై 28న జరుపుకునే ప్రపంచ హెప టైటిస్ దినోత్సవం, తీవ్రమైన కాలేయ వ్యాధి, క్యాన్సర్‌కు కారణమయ్యే కాలేయం వాపు అయిన వైరల్ హెపటైటిస్ గురించి వైద్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వజన ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి ఫైనల్ ఇయర్ మెడికల్ విద్యార్థులకు 300 మంది వైద్యులకు హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆసుపత్రిలోని రెండవ డోస్ ఒక నెల తర్వాత ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కేఎంసి ఇంచార్జ్ ప్రిన్సిపల్, డాక్టర్ హరిచరణ్ మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయానికి సంబంధించిన వ్యాధి. ఇది సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుందని కొన్నిసార్లు ఇతర కారణాలు రావచ్చు అన్నారు. వైరల్ హెపటైటిస్ ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇది కాలేయ వాపుకు కారణమవుతుంది. తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధులు, కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది అని అన్నారు. ఈ

కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, సిఎస్ఆర్ఎమ్ఓ డా.వెంకటరమణ, ఎస్‌పిఎం డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా.సుధా కుమారి, కేఎంసీ వైస్ ప్రిన్సిపల్ సిందియా శుభప్రద, గ్యాస్ట్రో ఎంటరాలజీ హెచ్ఓడి డా.మోహన్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర డా.శివబాల పాల్గొన్నారు.

పొదుపు మహిళల ఆందోళన

విశాలాంధ్ర - ఆదోని రూరల్: గణేకల్లు గ్రామంలో సుదీర్ఘ 18 ఏళ్లుగా గ్రామ బుక్ కీపర్‌గా సేవలందిస్తున్న నాగవేణిని అకారణంగా తొలగించడంపై గ్రామ పొదుపు సంఘాల మహిళలు సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామస్థుల అభిప్రాయాన్ని తీసుకోకుండానే,రాజకీయ ఒత్తిడితో లక్ష్మీనరసమ్మను కొత్త బుక్ కీపర్‌గా ఆన్లైన్‌లో నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు హనుమక్క నాయకత్వం వహించగా, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న,కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి,ఎంపీటీసీ లక్ష్మి తదితరులు సంఘీభావం తెలిపారు. డబ్బులు ఇచ్చినవారికే పదవులా, నిజాయితీగా పని చేసినవారిని ఎందుకు తొలగిస్తున్నారంటు మహిళలు నినాదాలు చేశారు. నాగవేణి మాట్లాడుతూ జీతం లేకుండా 13 ఏళ్లుగా స్వచ్ఛందంగా సేవలు అందించడం జరిగింది.కాంగ్రెస్, టిడిపి, వైసీపీ ప్రభుత్వాల హయాల్లో గ్రామానికి సేవలు చేశానని, 2007లో ప్రారంభమై, 2024 వరకు అంకితభావంతో చేశానన్నారు. అప్పుడు తొలగించలేదే, ఇప్పుడు ఎందుకు తొలగిస్తున్నారంటు భావోద్వేగానికి గురయ్యారు. కొత్త బుక్ కీపర్ వస్తే మా లోన్ ఖాతాలు తారుమారవుతాయి. లావాదేవీలు గందరగోళమవుతాయని పొదుపు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వ్యక్తిగత సమస్య కాదని,65 పొదుపు సంఘాల మహిళల ప్రశ్న అని అన్నారు. అనంతరం ఏవో వసుంధర వచ్చి సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ధర్నా విరమించారు. వెలుగు ఏపీఎం వీరన్న, వెలుగు సిసి రవి మాట్లాడుతూ అధికార కూటమి నాయకుల ఒత్తిడితోనే ఆన్లైన్‌లో మార్పు జరిగిందన్నారు. త్వరలో గ్రామ సభ నిర్వహించి సభ్యుల అభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. సిపిఎం నేత వీరారెడ్డి మాట్లాడుతూ డబ్బుతో పదవులు కొంటున్న వ్యవస్థను ప్రజలు ఎదిరించాలన్నారు. అవసరమైతే వంటవార్పుతో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మళ్లీ ధర్నా చేస్తామని హెచ్చరించారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిర్మాణ రంగంలో పని చేస్తున్నారని వారి సంక్షేమన్ని మాత్రం నీరు గారుస్తున్నరని గతంలో తీవ్రంగా ఉపాధి లేక నష్టపోయిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు ప్రభుత్వం ను కోరారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జూపాడు బంగ్లా తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు చెంచన్న, సలీమ్, దివాకర్, శ్రీను, వలి, మనోహర్, మాగ్బుల్ బాష, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర - మిడుతూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. ఉదయం తల స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి నూతన వధూవరులు పుట్టల వద్ద, నాగుల కట్ట వద్దకు వెళ్లి కొబ్బరి గిన్నెలతో పాలు పోసి స్వామివార్లకు ప్రీతికరమైన నువ్వుల లడ్లు, చలిపిండి, పచ్చి బేడలతో కూడిన నైవేద్యాలను సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని గరీబ్ నగర్ నందు శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, కౌన్సిలర్ విజయ్ చౌదరి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీజీ క్రైస్ట్ చర్చ్ ఎన్నికల్లో ఆదాం, భాగ్యరాజా గేలుపు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: స్థానిక ఎస్పిజి క్రైస్ట్ చర్చ్ పోస్ట్రేట్-1లో ఆదివారం కమిటీ సభ్యుల ఎన్నికల్లో ఆదామ్, భాగ్యరాజాలు అత్యదిక మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికలో 13 వందల ఓట్లు ఉండగా వెయ్యి ఓట్లు వరకు పోల్ అయ్యియి. ఇందులో జనరల్ కేటగిరీలో పది మంది, స్త్రీల కటగిరీలో ఐదు, యూత్‌లో ఐదు మంది పోటీ చేయవలసి ఉంది. సభ్యులు రెండు ప్యనల్స్‌గా ఏర్పడి పోటీ పడ్డారు. ఆదివారం ఉదయం పదకొండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఓటింగ్ జరిగింది. పాస్టర్లు, సంఘ

సభ్యులు కలిసి ఓట్ల లెక్కింపు ప్రారంభమై సోమవారం తెల్లవారు జామున ముగిసింది. సోమవారం ఉదయం పాస్టర్ వర ప్రసాద్ రావు గెలుపొందిన సభ్యుల పేర్లను ప్రకటించారు. ఎన్నికల్లో ఆదామ్‌కు అత్యధికంగా 602 ఓట్లు రాగా, భాగ్యరాజ కు అత్యధిక 602 ఓట్లు వచ్చాయి. రాజారావు ప్యానెల్‌లోని ఇరవై మంది పోటీ చేసిన సభ్యులు అందరూ ఓటమి పాలైనారు. ఆదామ్,

భాగ్యరాజా ప్యానెల్‌లో ఇరవై మంది పోటీ చేసిన సభ్యులందరూ గెలుపొందారు. గత ఎన్నికల్లో గేలుపొందిన రాజారావు ప్యానల్ సభ్యులులో కొందరు ఒంటెద్దు పోకడలతో, చర్చ్ కానుకల, ఆర్థిక లావాదేవిలలో లొసుగులు ఉండడం, సంఘంలో భారీ వ్యతిరేకతతో ఉండటం వలన, ఈ ఎన్నికల్లో సంఘంలో ఓటర్లు రాజారావు ప్యానల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. గెలుపొందిన ఆదామ్ ప్యానెల్ కొత్త సభ్యులు మూడేళ్ల పాటు కమిటీ సభ్యులుగా కొనసాగుతారు.

ప్రభుత్వ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: బీసీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బిసి స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగడాల ఆనంద్ బాబు, రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కటారుకొండ సాయి కుమార్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు నేడు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారిని కలిసి హాస్టళ్లలో సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపాడు బీసీ బాలుర హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణం

చేపట్టాలని, లొద్దిపల్లె బీసీ బాలుర హాస్టల్ భవనానికి మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖలో తాజా బదిలీలలో అక్రమాలు జరిగాయని, అర్హతలేని వారికి పోస్టింగ్స్ ఇచ్చారని వాటి పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని విద్యార్థి నాయకులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. హాస్టళ్ల సమస్యలపై స్పందించిన కలెక్టర్ పెద్దపాడు హాస్టల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. లొద్దిపల్లె హాస్టల్ భవన మరమ్మతు పనులకు ఇప్పటికే నిధులు కేటాయించామని వాటిని ఇంజనీరింగ్ శాఖ అధికారులు త్వరలోనే పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు అశోక్, విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు పాల్గొన్నారు.